ఒక భూమి
ఒక ఇల్లు

దశ 2 వెతకండి మరియు కనుగొనండి

తరగతి 3, 4 & 5

కార్యాచరణ పుస్తకం

Dear Children,

There is a tiny virus outside, which is not so nice
and we are all staying safe in our houses like little mice.
Don't we all wish we had something to do,
a run in the field or a game of peek-a-boo or stapoo.
So why just sit in the house and dilly-dally
Let's all gather for an activity with our family.
And One Earth - One Home is the best way
To spend your time exploring nature today.
So, hello and welcome to a journey of fun,
where only 3 steps are taken one by one.

హలో! మీ అందరికీ 'ఒక భూమి – ఒక ఇల్లు' కార్యక్రమానికి స్వాగతం

మీతో పాటు, మీ ఇంట్లో నివసించే ఇతర జీవులు కూడా ఉన్నాయని మీకు తెలుసా?
చక్కెర దగ్గర ఉన్న చీమలు లేదా సమీపంలోని చెట్టుపై పక్షుల గానం లేదా 180 డిగ్రీలలో ఒక సాలీడు తన వలయంలో ఊగుతూ ఉండటం మీరు చూసి ఉండవచ్చు.

మనం మన గ్రహం – భూమిని అనేక మొక్కలు మరియు జంతువులతో పంచుకుంటాము. అవి అడవుల్లో ఉన్నా, మన వనరులను జాగ్రత్తగా ఉపయోగిస్తు మన ఇళ్ళలో ఉన్నా వాటిని మనం గౌరవించాలి.

కాబట్టి, మన సరదా ప్రయాణాన్ని ప్రారంభిద్దాం, ఇందులో 3 ప్రధాన దశలను ఒక్కొక్కటిగా తీసుకుందాము.

దశ 1 – వెతకండి మరియు కనుగొనండి

దశ 2 – చూడండి మరియు నేర్చుకోండి

దశ 3 – చర్చించండి మరియు చేయండి

సంతోషకరమైన మరియు ఆరోగ్యకరమైన గ్రహం కోసం
మనమందరం కలిసి మన ఇళ్ళను ప్రకృతికి అనుకూలమైనవిగా చేసుకుందాం.



తల్లిదండ్రులకు / సంరక్షకులకు గమనిక

“ఒక భూమి-ఒక ఇల్లు” అనేది ఒక చిన్న 10 వారాల కార్యక్రమం. వారానికి 30 నిమిషాల కార్యాచరణ సమయం మాత్రమే అవసరం.

- వర్క్‌షీట్‌లను ప్రింట్ చేయవచ్చు లేదా ఖాళీ కాగితం / పుస్తకంలో పూర్తి చేయవచ్చు.

- అన్ని కార్యకలాపాలు చేసే సమయంలో మీ పిల్లలకు మద్దతు ఇవ్వండి మరియు వర్క్‌షీట్‌లను పూర్తి చేయడంలో వారికి సహాయపడండి.

- ప్రతి కార్యాచరణకు సహాయపడేచిన్న వీడియో ఉంటుంది, ఈ వీడియో ఉపాధ్యాయులకు వాట్సాప్‌ద్వారా పంపబడుతుంది లేదా ప్రతి వర్క్‌షీట్‌లో అందించిన లింక్ నుండి డౌన్‌లోడ్ చేయవచ్చు.

- ఎల్లప్పుడూ చిన్న విజయాలనుకూడా వేడుక జరుపుకోండి మరియు సరదాగా కుటుంబ సమయాన్ని గడపండి.

దశ 2
చూడండి మరియు నేర్చుకోండి

మనం కొంత దూరం వచ్చాము! ఇది 'ఒక భూమి ఒక ఇల్లు' రెండవ దశలో పాలుగొనవలసిన సమయం.

ఇందులో 3 వర్క్‌షీట్లు మరియు 1 వీడియో ఉన్నాయి.

సూచిక

వీడియో V2A: మన ఎంపిక ముఖ్యమైనది

సరళమైన, చక్కగా రూపకల్పన చేయబడిన మరియు గ్రహం కోసం శ్రద్ధ వహించే ఇంటి ఫోటో కథనం చూడండి
https://youtu.be/d_T1iNHOHGk

వర్క్‌షీట్ W2A: నా అలవాట్ల జాబిత

చార్ట్‌లో ఉన్న మీ అలవాట్లను పరిశీలించండి మరియు మీకు ఎక్కువ హ్యాండ్ ప్రింట్స్ లేదా ఫూట్ ప్రింట్స్ వచ్చాయో లెక్కించండి.

వర్క్‌షీట్ W2B: నా ఇల్లు పర్యావరణ అనుకూల గృహమా?

మీ ఇల్లు పర్యావరణ అనుకూలమైనదని తెలుసుకోండి.

వర్క్‌షీట్ W2C: కుటుంబ సమావేశం

మీ ఫలితాలను చర్చించండి మరియు మీ కుటుంబం మరింత పర్యావరణ అనుకూలమైన గృహంగా మారడానికి చేసే పనులను గీయండి.

నేర్చుకున్న విషయాలు మళ్ళీ పరిశీలిద్దాం

మీరు నేర్చుకున్న వాటిని పునఃపరిశీలించండి మరియు తిరిగి నివేదికను తయారు చేయండి.

ఒక భూమి - ఒక ఇల్లు కార్యక్రమం కూడా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో సహాయపడుతుంది.

దశ 2 ఈ క్రింది లక్ష్యాల కోసమే:

వీడియో V2A

ఇది వీడియో సమయం

మన ఎంపిక ముఖ్యమైనది

సరళమైన, చక్కగా రూపకల్పన చేయబడిన మరియు మన గ్రహం పట్ల శ్రద్ధ వహించే ఇంటి ఫోటో కథనాన్ని చూడండి.

వీడియో క్లిప్ ఇక్కడ వస్తుంది: https://youtu.be/d_T1iNHOHGk

వర్క్‌షీట్ W2A

నా అలవాట్ల పట్టిక!

ఈ 'అలవాట్ల పట్టిక' నుండి మీరు చేయాలనుకుంటున్న పనుల క్రమ సంఖ్యను టిక్ చేయండి లేదా వ్రాయండి.

హ్యాండ్ ప్రింట్స్

1. నేను మొక్కను జాగ్రత్తగా చూసుకుంటాను. ◯
2. నేను ఇంటి నుండి బట్ట సంచిని మార్కెట్‌కు వెళ్ళినప్పుడు తీసుకువెళ్తాను. ◯
3. నేను చేతులు సరిగ్గా కడుగుతాను. ◯
4. నేను సురక్షితంగా సైకిల్‌పై వెళ్తాను మరియు సమీపంలో వెళ్ళవలసిన ప్రదేశానికి నడుస్తాను. ◯
5. నేను పక్షులు కిచకిచలాడటం చూస్తాను. ◯
6. నేను ఈ రోజు నా ఆహారాన్ని మొత్తం తినేశాను. ◯
7. నేను తినగలిగేంత మాత్రమే నా పళ్ళెంలో తీసుకుంటాను. ◯
8. మొక్కలు మరియు జంతువుల గురించి కథలు వింటాను. ◯
9. నేను చెత్తను రోడ్డు మీద పడేస్తాను. ◯
10. లైట్లు ఉపయోగంలో లేనప్పుడు నేను వాటిని ఆపివేస్తాను. ◯

ఫూట్ ప్రింట్స్

11. నేను నీటితో ఆడుతాను. ◯
12. నేను పాలీబ్యాగులు ఉపయోగిస్తాను. ◯
13. నేను కుళాయి తిప్పి ఉంచి పళ్ళు తోముకుంటాను. ◯
14. కాగితపు బొమ్మలు తయారు చేయడానికి నా పుస్తకంలోని పేజీలను చింపి వాడుతాను. ◯
15. నేను క్రమం తప్పకుండా కొత్త బొమ్మలు కొంటాను. ◯
16. నేను నా పళ్ళెంలో మిగిలిన ఆహారాన్ని పడేస్తాను. ◯
17. నేను క్రమం తప్పకుండా చిప్స్ ప్యాకెట్లను కొంటాను. ◯
18. నేను ఇంటి వ్యర్థాలన్నింటినీ చెత్త బుట్టలో పడేస్తాను. ◯
19. నేను నా బొమ్మలను ఇతరులతో పంచుకుంటాను. ◯

ఇప్పుడు మీకు లభించిన హ్యాండ్ ప్రింట్ మరియు ఫూట్ ప్రింట్ సంఖ్యను లెక్కించండి!			

ఇంకా మీరు ఏమి నేరుచుకున్నారు?

వర్క్ షీట్

W2B

నా ఇల్లు పర్యావరణ అనుకూల గ్రహమా?

మనం క్రమం తప్పకుండా నీటిని ఉపయోగిస్తాము, ఆహారాన్ని తయారుచేస్తాము మరియు మన ఇంట్లో వ్యర్థాలను ఉత్పత్తి చేస్తాము. మనం వీటిని ఉపయోగించే విధానాన్ని బట్టి మన ఇల్లు పర్యావరణ అనుకూలమైనదా కాదా అని తెలుస్తుంది. మీరు మరియు మీ కుటుంబం ఇంట్లో చేసే అన్ని పనులపై ఈ క్రింది పట్టిక యొక్క డబ్బాల క్రమ సంఖ్యలను వ్రాయండి లేదా రంగు వేయండి.

పర్యావరణ అనుకూలమైన ఇల్లు పట్టిక

నీరు



1. మేము ఒక్క రోజులోనే కారుతున్న కొళాయిల మరమ్మత్తు చేయిస్తాము.

2. మేము స్నానం చేయడానికి బకెట్ ఉపయోగిస్తాము.

3. నేల/వాహనాన్ని శుభ్రం చేయడానికి, బట్టలు ఉతకడానికి ఉపయోగించే నీటిని మేము తిరిగి ఉపయోగిస్తాము.



4. మేము వర్షపునీటిని మూసివున్న పెద్ద డబ్బాలలో పట్టి పెట్టుకొని తరువాత అవసరాలకి ఉపయోగిస్తాము.



5. మేము కుళాయి తిప్పిపెట్టి మా కూరగాయలను కడుగుతాము.



6. మేము అవసరమైనప్పుడు మాత్రమే మా మొక్కలకు నీళ్ళు పోస్తాము.

ఆహారం

1. మేము తినే ఆహారంలో కొంత మా ఇంట్లో పండించుకుంటాం.

2. మేము స్థానికంగా పండించే పండ్లు, కూరగా ులను తింటాం.



3. వృధా కాకుండా ఉండటానికి మేము మా ఆహారాన్ని జాగ్రత్తగా నిల్వ చేస్తాము.



4. మేము ఇంట్లో జామ్ మరియు పచ్చళ్లు తయారు చేస్తాము.

5. మేము తాజా ఆహారాన్ని అవసరమైన పరిమాణంలో వండుకుంటాము.

6. మేము మిగిలిపోయిన ఆహారాన్ని కంపోస్టింగ్ కోసం ఉపయోగిస్తాము

వ్యర్థాలు

1. మేము తడి మరియు పొడి వ్యర్థాలను విడిగా సేకరిస్తాము.

2. మేము మా తోట వ్యర్థాలను కంపోస్ట్ చేస్తాము.

3. మేము దుకాణానికి వెళ్ళేప్పుడు మా ఇంటి నుండి ఎల్లప్పుడు సంచిని తీసుకువెళతాము.



4. మేము ఇంటి కోసం కొత్త వస్తువులను కొనడానికి ముందు ఆలోచిస్తాము.

5. మేము ప్లాస్టిక్‌తో తయారు చేసిన వస్తువులను చాలా వరకు కొనకుండా ఉంటాము.

6. మేము సీసాలు మరియు డబ్బాలను మళ్ళీ ఉపయోగిస్తాము.

లెక్కించు మరియు వ్రాయు! మూడు విషయాలలో ప్రతి ఒక్కదానిలో మీరు ఎన్ని పనులు చేస్తారు?		
నీరు	ఆహారం	వ్యర్థం

మరింత పర్యావరణ అనుకూల గృహంగా మారడానికి, మీరు మరియు మీ కుటుంబం పైన ఉన్న పట్టికలో ఇచ్చిన చర్యలను చేయవచ్చు.

వర్క్‌షీట్ W2C

కుటుంబ సమావేశం!

మీ కుటుంబానికి పర్యావరణ అనుకూల ఇల్లు యొక్క పట్టిక (వర్క్‌షీట్ W2B) ను చూపించండి మరియు మీ ఇంటికి వచ్చిన స్కోర్‌ను చర్చించండి.

మీ కుటుంబం ఇప్పుడు చేసే పనులను మరియు పర్యావరణ అనుకూలమైన గృహంగా మారడానికి వారు మార్చల్సిన విషయాలను నిర్ణయించండి మరియు వ్రాయండి.

	నా కుటుంబం ప్రస్తుతం చేసే పనులు అంత పర్యావరణ అనుకూలమైన పనులు కావు	మా ఇంట్లో మేము మార్చాలనుకుంటున్న విషయాలు
నీరు		
ఆహారం		
వ్యర్థాలు		

నేర్చుకున్న విషయాలు మళ్ళీ పరిశీలించు సమయం!

అభినందనలు! మీరు మొదటి దశని పూర్తి చేసారు

ఇప్పటి వరకు మనం నేర్చుకున్న వాటన్నిటిని చూద్దాం!

ఈ క్రింది జాబితాలో మీకు తెలిసిన అన్ని విషయాల క్రమ సంఖ్యలను టిక్ చేయండి లేదా వ్రాయండి.

1. నా పర్యావరణ అనుకూల అలవాట్లు.

2. ప్రకృతిలో నా ఫూట్ ప్రింట్.

3. పర్యావరణ అనుకూలమైన ఇల్లు అంటే ఏమిటి?

4. పర్యావరణ అనుకూల అలవాట్లు ఏవి?

5. ఇల్లు ఎంత పర్యావరణ అనుకూలమైనది?

6. మా ఇంటిని పర్యావరణ అనుకూలంగా మార్చడానికి మా కుటుంబం చేసే పనులు.

మీరు దశ 2 పూర్తి చేసినందున, పాండా బాట్ మీకు 'ఒక భూమి ఒక ఇల్లు' బ్యాడ్జి ఇవ్వాలనుకుంటుంది. ఈ లింక్ నుండి బ్యాడ్జ్‌ను డౌన్‌లోడ్ చేయండి:

https://www.wwfindia.org/about_wwf/environmental_education/one_earth_one_home/step_two_badge.cfm